01ATP23_01ATP23.qxd 23-05-2023 PM 10:36 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 24 మే 2023 పేజీలు : 04

నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళిక బద్ధంగా పనిచేయండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశానికి హాజరైన అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా, మే 23, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాల సాధనకై అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని, లక్ష్యసాధనలో పురోగతి చూపకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు హెచ్చరించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని వివిధ సంక్షేమ పథకాల అమలుపై గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌కు సమగ్ర నివేదికలు సిద్ధం చేసేందుకు అధికారులతో కలసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. నాడు-నేడు పనులను స్కూళ్ళు తెరిచే నాటికి పూర్తి చేయాలని, జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీకిచర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ఏమైనా సమస్యలు గుర్తిస్తే వాటిని కన్సిస్టెంట్ రిథమ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, విద్యాశాఖ అధికారులు సత్వర పరిష్కారం అందించాలన్నారు. బాలింతల సర్వే, సంబంధిత మహిళా శిశు సంక్షేమ అధికారి, డిఎంహెచ్ఓ సర్వే సకాలంలో పకడ్బందీగా జరిగేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. 6-19 సంవత్సరాల పిల్ల ఆధార్ నమోద, 0-5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదుకుచర్యలు చేపట్టాలని, జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, పిహెచ్‌సి, సిహెచ్‌సి, అర్బన్ హెల్త్ సెంటర్‌లలో పుట్టిన పిల్లలకు సత్వర మే జనన ధృవీకరణ పత్రాలను అందజేయాలని, తదనుగుణంగా ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్ ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమమని, ఇందలుఓ ఓపి మరియు ఫాలో అప్ యాక్షన్ సక్రమంగా ఉడాలన్నారు. జగనన్న విద్యాదీవెన కార్యక్రమం ద్వాఆర డిజిటల్ అక్నాలజ్‌మెంట్ పనులు 100% పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సిపిఓ విజయకుమార్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, డిఎంహెచ్ఓ ఎస్‌వి కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గ్రామ, వార్డు నోడల్ అధికారి శివారెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ యువవాణి, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడుజగనన్న విద్యాదీవెన నిధుల విడుదల

జనవరి, ఫిబ్రవరి, మార్చి 2023 త్రైమాసికానికి సంబంధించిన జగనన్న విద్యాదీవెన నిధులను విడుదల చేస్తున్నట్లు సా:గిక సంక్షేమ శాఖ డిడి శివరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ త్రైమాసికానికి సంబంధించి శ్రీసత్య సాయి జిల్లా వ్యాప్తంగా 31,675 మంది అర్హులైన విద్యార్థుల తల్లులు 29,006 మందిఖాతాలకు రూ.25.33 కోట్లు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ మొత్తాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈస్ట్ గోదావరి జిల్లా కొవ్వూరు నుండి బుధవారం విడుదల చేస్తారన్నారు. అందులో ఎస్‌సి సంక్షేమం క్రింద 141 మంది విద్యార్థులకుగాను, 140 మంది తల్లుల ఖతాలో రూ.21.73 లక్షలు, ఎస్‌టి 2,141 మంది విద్యార్థులకు 1915 మంది తల్లుల ఖాతాకు రూ.1.58 కోట్లు, బిసి 19295 మంది విద్యార్థులకు గాను ,17,588 మందితల్లుల ఖతాల్లోకి రూ.14.66 కోట్లు, కాపు సంక్షేమంక్రింద 2,872 మంది తల్లులై 2676 మంది ఖాతాలలోకి రూ.2.36 కోట్లు, ఈబిసి 3,768కి 3,522మంది తల్లుల ఖతాకు రూ.4.21కోట్లు, ముస్లిం మైనారిటీ క్రింద 3,429 మంది తల్లులు 3,140 మంది ఖాతాలకు రూ.2.25 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ క్రింద 29 మంది తల్లులు 26 మంది ఖాతాకు 2.44 లక్షల రూపాయలను జమ చేయడంజరిగిందన్నారు. ఈ మేరకు బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్ నందు ఉదయం 11గంటలకు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టండి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

సమావేశంలో పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సా ్థనిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి భూసేకరణ అంశంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల విస్తరణ వంటి అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి అవసరం దృష్ట్యా ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన అవసరం పెరిగిందన్నారు. జిల్లాలో 544డి జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జూలై లోగా జాతీయ రహదారుల అథారిటీకి భూమి అందించాలన్నారు. రాయదుర్గం పట్టణంలో చేపడుతున్న బెంగుళూరు - తుముకూరు - రాయదుర్గం రైల్వేలైన్ నిర్మాణం కోసం 2 ఎకరాల భూమిని త్వరితగతిన సేకరించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట రోడ్డు ఫినిషింగ్ మరియు బ్యూటిఫికేషన్ పనులు పూర్తి చేయాలన్నారు.

అహుడా ఎంఐజి లేఅవుట్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఆర్డీఒలు మధుసూదన్, నిశాంత్‌రెడ్డి, జె.రవీంద్ర, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు, జాతీయ రహదారుల అథారిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

5వ రోజు ఉత్కంఠ భరితంగా రాప్తాడు-ధర్మవరం సూపర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్

- ఎండను సైతం లెక్క చేయకుండా రాణిస్తున్న ఆటగాళ్లు - ఎన్ఎస్ గేటులో పోటీలను ప్రారంభించిన పరిటాల సునీత - తగిన జాగ్రత్తలు తీసుకోవాలని క్రీడాకారులకు సూచన

క్రీడలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత,

క్రికెట్ ఆడుతున్న మాజీ మంత్రి పరటాల సునీత

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న రాప్తాడు-ధర్మవరం సూపర్‌లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగుతోంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆటగాళ్లు ఎండను సైతం లెక్క చేయకుండా ఉత్సాహంగా మైదానంలో కదులుతున్నారు. ఫోర్లు, సిక్సులతో అదరగొడుతున్నారు. 5 రోజు పోటీల్లో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గేట్‌లో పోటీలను మాజీ మంత్రి పరిటాల సునీత ప్రారంభించారు. తొలి మ్యాచ్ చిన్న పేట-బ్రహ్మణపల్లి జట్లమధ్య జరిగింది. సునీత టాస్ ఎగుర వేసి పోటీలను ప్రారంభించారు. కాసేపు బ్యాట్ పట్టుకుని సందడి చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయంచేసుకుని ఆల్‌ది బెస్ట్ చెప్పారు. ఎండ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, భోజన వసతి, షామియానా సౌకర్యాలను కల్పించారు. ధర్మవరం, రాప్తాడు రెండు నియోజకవర్గాల్లో పోటీలు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి.

5వ రోజు జరిగిన మ్యాచ్‌లకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే.. ధర్మవరం నియోజకవర్గంలో మంగళవారం 15 మ్యాచ్‌లు జరగగా వాటిలో చిన్నూరు టీంపై ధర్మవరం ప్రెండ్స్ లెవెన్ టీమ్, ఓబులనాయుని పల్లి టీంపై గొట్లూరు క్రేజీ బాయ్స్ టీమ్, పోతుకుంట టీమ్‌పై వసంతపురం టీమ్, డిఆర్‌కె కింగ్స్ టీమ్‌పై అనంతసాగరం టీమ్, కట్టకిందపల్లి టీమ్‌పై బత్తలపల్లి హంటర్ టీమ్, బత్తలపల్లి పెద్దమ్మ టీంపై బత్తలపల్లి కోటి గోపి టీమ్, పిన్నదరి ఎస్సీ టీంపై తాడిమర్రి టీం, పిన్నదరి బిసి టీంపై శివంపల్లి టీం, తాడిమర్రి టు టీంపై తాడిమర్రి ఫ్రెండ్ టీమ్, ఆర్ఎస్ తాండ టీంపై ముదిగుబ్బ తెలుగు యువత టీం, జై శ్రీరామ్ టీంపై దొరిగల్లు క్వార్టర్స్ టీం, సానేవారిపల్లి టీంపై నాగిరెడ్డిపల్లి టీం, ముదిగుబ్బ గద్వాల్ టీంపై పొడరాళ్లపల్లి టీంలు విజయం సాధించగా, రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఈ రోజు 18 మ్యాచ్‌లు జరగగా, వాటిలో రంగంపేట టీంపై తోపుదుర్తి నరేష్ టీం, వై కొత్తపల్లి టీంపై మదిగుబ్బ శివటీం, వడ్డుపల్లి టీంపై పంపనూరు టీం, ఆత్మకూరు ప్రవీణ్ టీంపై ఆత్మకూరు దాసు టీం, అక్కంపల్లి ఎన్ఆర్ కాలనీ టీంపై ఇటుకలపల్లి టీం, పంపాపురం టీంపై బుక్కచెర్ల టీం, తదితర టీంలు విజయం సాధించాయి.

నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం-ఎమ్మెల్యే

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ,

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిరూరల్, మే 23 ప్రభాతవార్త తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన మూడవ విడత ప్రజా సంక్షేమయాత్ర మంగళవారం 8వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండలంలోని వంగనూరు గ్రామం నుండి ప్రారంభమైన ప్రజాసంక్షేమ యాత్ర కొండేపల్లి, జంబులపాడు, చల్లవారిపల్లి, గన్నెవారిపల్లి పంచాయతీలోని ఆర్డీటి కాలనీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నవరత్న సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రాకల తోడ్పాటునందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రాప్తాడు నియోజకవర్గ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారు

- వాలెంటీర్ల వ్యవస్థ గురించి స్వయంగా ప్రధానమంత్రే కితాబిచ్చారు
- ప్రజా సంపదను చంద్రబాబు హయాంలో లూటీ అయితే జగనన్న ఈరోజు పంచుతున్నారు
- రాప్తాడు, పాపంపేటలో వాలెంటీర్ల సన్మానంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం ,

వాలెంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో రాప్తాడు నియోజకవర్గ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాప్తాడు, అనంతపురం రూరల్ పాపంపేటలో వాలెంటీర్ల సన్మాన కార్యక్రమాల్లో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఈ రోజుకు నాలుగేళ్లయింది. నియోజకవర్గప్రజలందరికీ రుణపడి ఉంటా, వాలెంటీర్ల వ్యవస్థ సక్సస్ గురించి స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీనే ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడి దేశానికి ఆదర్శమైన వ్యవస్థ అంటూ కొనియాడారు. ఈ వ్యవస్థ ఉండడం వల్లే రాష్ట్రంలో కరోనాను సక్సెస్ ఫుల్‌గా ఎదుర్కోగలిగాం, ప్రజా సంపద ఆరోజు (చంద్రబాబు హయాంలో) లూటీ అయితే ఈ రోజు జగనన్న పంచుతున్నారన్నారు. ఒక మనసున్న మారాజు ముఖ్యమంత్రి అయితే ప్రజలను ఎలా చూసుకుంటారనేది ఈ రోజు ప్రపంచానికి తెలిసింది.

జూన్ 6న తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ప్రారంభం : తోపుదుర్తి మహిళ్ళా సహకార డెయిరీ జూన్ 6న ప్రారంభిస్తున్నాం, తల్లిపాలంత శ్రేష్టమైన పాలను మనం మార్కెట్‌కు ఇవ్వబోతున్నాం. అందు కోసమే మన బ్రాండ్ అమ్మ అని పేరు పెట్టాం. మహిళా పాడి రైతులు పడుతున్న కష్టానికి తగ్గ ఫలితం దక్కాలని చేస్తున్న ఈ ప్రభుత్వానికి జిల్లాలోని వాలెంటీర్లందరూ తోడ్పాటునందించాలని కోరుతున్నా..

చంద్రబాబులా నేను మాట తప్ప లేదు : చంద్రబాబునాయుడులా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట తప్పలేదు. ఆయన ఇచ్చిన మేనిఫెస్టోను వెబ్‌సైట్‌లో లేకుండా చేశారు. నేను రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా, పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకుని వస్తానని చెప్పి నిలబెట్టుకున్నా అన్నారు.

నియోజకవర్గంలో ప్రతిపక్షం లేదు : దురదృష్ట వశాత్తు నియోజకవర్గంలో ప్రతిపక్షంలో లేదు. ప్రతిపక్షం పని చేయడం లేదు, ఎందుకంటే గత ప్రభుత్వంలో అందినకాటికి దోచుకుని వెళ్లిపోయారన్నారు.

ఇంటింటికీ పిఏబిఆర్ నీరు : కక్కపల్లి కాలనీ, పాపంపేట, అక్కంపల్లి, కురుగుంట, రాచానపల్లి పంచాయితీల్లో ప్రతి ఇంటికీ పిఏబిఆర్ నుంచి తాగునీటిని అందిస్తాం. ఇప్పటికే టెండర్లు కూడా పిలిచారు. జలజీవన్ మిషన్ కింద పిఏబిఆర్ నుంచి ఆత్మకూరు రూ.38 కోట్లతో టెండర్లు పిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపండి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త జిల్లాలో లింగ నిర్ధారణ నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో లింగ నిర్ధారణ నిరోధ చట్టం అమలుపై జిల్లా స్థాయి సలహా సమితి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెంచి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తున్న సా ్కనింగ్ సెంటర్లపై పక్కా రుజువులతో కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు, వాటి నిర్వహణపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలన్నారు. సిపి పిఎన్‌డిటి చట్ట ప్రకారం గ్రామస్థాయి, మండల స్థాయి, డివిజనల్ స్థాయిలో కమిటీ సమావేశాలను ప్రతి నెలా తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా వున్న ప్రాంతాల వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల వారిగా అందించాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ సెషన్స్ (ఫోక్సో) జడ్జి స్వరాజ్యం, డిఎంహెచ్ఓ వీరబ్బాయి, పిసిపిఎన్‌డిటి చట్టం నోడల్ అధికారి యుగంధర్, ఆర్డీఒలు మధుసూదన్, జె.రవీంద్ర, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిసిహెచ్ఎస్ కృష్ణవేణి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఒకే గ్రామం ఒకే పార్టీ రెండు సభలు

- టీడీపీ లో రెండు వర్గాలు పోటా పోటీగా సభలు నిర్వహణ
- కంబదూరులో ఒక వర్గం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి,మరోక వర్గం విద్యుత్ ఛార్జీల పెంపు పై నిరసన
- మరో సారి బహిర్గతం అయిన టీడీపీ గ్రూపు రాజకీయాలు

ఇదేమి కర్మ రాష్ట్రానికి సభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరనాయుడు

కంబదూరు, మే 23, ప్రభాతవార్త: కళ్యాణదుర్గంలో రోజు రోజుకు గ్రూపు రాజకీయాలు మితి మీరి పోతున్నాయి. ఉమ వర్సెస్ ఉన్నం రెండు వర్గాలుగా విడాపోయి పార్టీ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా సభలు,సమావేశాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో మంగళవారం కళ్యాణదుర్గం టీడీపీ ఇంచార్జ్ మాధినేని ఉమ మహేశ్వర్ నాయుడు వర్గం అధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పేరిట ప్రత్యేక సభను ఏర్పాటు చేసి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.మరోక వర్గం అయిన మాజి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి వర్గం ఇంచార్జ్‌కు వ్యతిరేకంగా అదే కంబదూరు మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన చేపట్టారు.టీడీపీ పార్టీ కార్యకర్తలు ఏ కార్యక్రమంలో పాల్గోనలో తెలియక అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇరు వర్గలు ప్రభుత్వం పై విమర్శలు చేయడాన్ని ప్రక్కన పుడితే వీరు వ్యవహరిస్తున్న తీరు పట్ల సొంత పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు చీదరించుకుంటున్నారు.ఈ గ్రూపు రాజకీయాల వల్ల టీడీపీ పార్టీ ప్రమాదంలో పడే అవకాశం ఉందని సొంత పార్టీకి చెందిన క్రింది స్థాయి నాయకులు గుస గుసలాడుతున్నారు.ఈ తతాంగం అంతా కూడా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్ళినప్పటికి ఆయన అంటి ముట్టనట్లు గా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.2019 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నంను కాదని ఉమాకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి కళ్యాణదుర్గం టీడీపీలో ఉమ వర్సెస్ ఉన్నం అన్నట్లుగా వర్గ పోరు జ్వాలలు రగులుతున్నాయి.టీడీపీ గ్రూపు రాజకీయాల వల్ల 2024 ఎన్నికలు అధికార పార్టీ వైసీపీ ప్లస్ అయ్యే అవకాశం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇదంతా ఒక ఎత్తయితే ఇరు వర్గాల వార్తలను కవర్ చేయలేక మీడియా నానా తంటాలు పడుతున్నట్లు చేప్పవచ్చు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన చేపడుతున్న ఉన్నం వర్గం

జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తండ్రి మృతి

బెలుగుప్ప, మే 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దతిప్పయ్య తండ్రి తిప్పయ్య స్వర్గస్తులయ్యారని తెలిపారు. పార్థివ దేహాన్ని సందర్శించడానికి ఉరవకొండ పాయ్యావుల శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళ్యాణదుర్గం నియోజకవర్గం ఉమా మహేశ్వర్‌నాయుడు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల నాయకులు కూడా నివాళులు అర్పించి వారికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

వేరుశనగను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

బెలుగుప్ప, మే 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఖరీఫ్ సీజన్‌కు వేరు శనక్కాయలను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ పరిశీలించారు. గోడన్‌లో ఏర్పాటు చేసిన వేరుశనక్కాయలను గ్రేడ్‌లను పరిశీలించి, అనంతరం తూకాలను తెలుసుకున్నారు. వేరుశనక్కాలలో మొలకెత్తినవి ఉండటం వల్ల దాన్ని సరిచేసుకుని ప్యాక్ చేసి రైతులకు అందించాలని, దానికి సంబంధించిన డీలర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృత్యుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా ఉన్న ఎంపిపి స్కూల్

అపరిశుభ్రంగా ఉన్న ఎంపిపి స్కూల్

కళ్యాణదుర్గం టౌన్, మే 23 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరధి గూబనపల్లి గ్రామంలో ఎంపిపి గవర్నమెంట్ స్కూల్ ఆవరణంలో ఉన్న పెద్ద చెట్టు, కాంపౌండ్ వాల్, ఇటీవల కురిసిన వర్షాలకు, గాలికి కూలీ పోవడం జరిగింది. స్కూల్ పిల్లలకు వేసవి సెలవులు ఉండడంతో చిన్నారులు బ్రతికి పోయారు. ప్రతి సంవత్సరము వర్ష కాలంలో ఏదో ఒకవైపు ఉన్న కాంపౌండ్ వాల్ నేల కొరగడం కూలి పోవడం జరుగుతుంది. స్కూల్ ప్రక్కన ఉన్న ఇరుగు పొరుగు వారు వాళ్ల పశువులు, మేకలు, ఎనుములను స్కూల్ ఆవరణంలో ఉంచుతున్నారు. అక్కడ బోరు నీరు నిల్వ ఉండడం ఆ నీటిలో పశువులు పడుకోవడం, ఆ నీటిలో పిల్లలు ఆడుకోవడం జరుగుతుంది. అలా చేయడం వల్ల పిల్లలు రోగాల భారిన పడుతున్నారు. ఎప్పుడూ అక్కడ నీరు నిల్వ ఉండడం వల్ల ఆ ప్రాంత మంతా దుర్వాసన వస్తుంది. ఇలాంటి గాలి పీల్చిన పిల్లలకు తొందరగా జబ్బులు రావడానికి అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి. చాలా సార్లు అధికారులకు చెప్పిన ఈ సమస్యను పరిష్కరించే నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికైనా విద్యా అధికారులు, మున్సిపల్ అధికారులు, స్పందించి జూన్‌లో స్కూల్ రీ ఓపెన్ సమయానికి సమస్యలను పరిష్కరించి చిన్న పిల్లల బాగా చదువుకోవడానికి మంచి సౌకర్యాలు కల్పించాలని సోషల్ మీడియా ద్వారా అధికారులకు తెలియజేస్తున్నాము.

అప్రకటిత విద్యుత్ కోతతో ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే ఊరుకునేది లేదు..

- మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి

ఈఈకి వినతి పత్రాన్ని అందిస్తున్న హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం, మే 23 ప్రభాతవార్త : అప్రకటిత విద్యుత్ కోతతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మండి పడ్డారు. మంగళవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈఈకి పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు పంట పొలాలకు నీళ్లు అందించలేకపోతున్నారని, ఇక సామాన్య గృహ వినియోగదారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతకాని తనం వల్లే రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా అప్రకటిత విద్యుత్ కోతల నివారించి రైతులకు, గృహ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆర్.జి.శంకర్, జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మల్లిపల్లి నారాయణ, గడ్డం రామాంజినేయలు, నారాయణపురం ఎరిస్వామి, మునీర్, పాలబండ్ల రామన్న, కునే సాయినాథ్, ములకలేడు నరసింహులు, లింగారెడ్డి, మాగం ఈరన్న, గోళ్లరాము, సత్తి, మల్లికార్జున, లావణ్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి- సీపీఐ నేతలు

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నేతలు

కళ్యాణదుర్గం, మే 23 ప్రభాతవార్త : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నేతలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, జిల్లా సమితి సభ్యులు వై.గోపాల్, మహ్మాదేవ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలంలో రెండు రోజులక్రితం కురిసిన అకాల వర్షాలు వల్ల పడిన వడగళ్లకు దెబ్బతిన్న బొప్పాయి, మ ఆమిడి, పత్తి, మొక్కజొన్న పంటలను ఆ పార్టీ నేతలు పరిశీలించారు. ముఖ్యంగా తూమకుంట, బెస్తరపల్లి, కరిగానిపల్లి, బసాపురం గ్రామాలలో దాదాపు 40 ఎకరాలు బొప్పాయి, 20ఎకరాల టొమాటో 50 ఎకరాలలో పత్తి, 100 ఎకరాలలో మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఈ పంటలు సాగు చేయడానికి లక్షలాది రూపాయలు రైతులు పెట్టుబడి పెట్టారన్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి బొప్పాయి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు, టొమాటో పంటకు యాభై వేల రూపాయలు, పత్తిపంటకు యాభై వేల రూపాయలు, మొక్కజొన్న పంటకు యాభై వేల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో మంత్రి ఇంటి వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల కార్యదర్శి శివలింగప్ప, సీపీఐ నాయకులు రవి, చిక్కన్న, మహేష్ ఏఐవైఎఫ్ నాయకులు మల్లి, గంగాధర్, శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గంటలపాటు స్తంభించిన ట్రాఫిక్

- వామ్మో శాతవాహన వాహనాలు
- పట్టించుకోని అధికారులు - భయబ్రాంతుల్లో ప్రజలు

ట్రాఫిక్ జామ్ కావడంతో నిలిచిపోయిన శాతవాహన కర్మాగార వాహనాలు

బొమ్మనహాళ్, మే 23 ప్రభాతవార్త : మండల పరిధిలోని అనేవముద్రం రెవెన్యూ పరిధిలోగల శాతవాహన ఇస్పాత్ కర్మాగారంకు వచ్చే హెవీ వెహికల్స్, టన్నెల్స్ వాహనాలు శాతవాహన కర్మాగారం నుంచి బొమ్మనహాళ్ వ్యవసాయ మార్కెట్ సరిహద్దు వరకు మంగళవారం సుమారు 2వేల వాహనాల దాకా ప్రధాన రహదారిపై నాలుగు గంటలు ఆగిపోయాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వాహనాలకు సరైన రహదారి లేక ఒక వాహనం అంతరాయానికి గురైనందున వాహనాలు ఆగిపోవడంతో వాహనాల రాక పోకలు ఆగిపోవడంతో పరిస్థితి ఆందోళన కార ంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు స్థానిక ఎస్ఐకి సమాచారం ఇచ్చి వాహనాలను హుటాహుటిన తరలించారు. పోలీస్ స్టేషన్ ముందే వాహనాలు ఆగిపోయి ఉంటే మాకేమి పట్టనట్లు వ్యవహరించారని గ్రామస్తులు తెలిపారు. శాతవాహన ఇస్పాత్ కర్మాగార యజమాన్యం బొమ్మనహాళ్ గ్రామ చివరి నుంచి రహదారిని ఏర్పాటు చేసుకోవాలని, బళ్లారి, కళ్యాణదుర్గం ప్రదాన రహదారిపై నుంచి వాహనాలను తిరుగుతూ పోటాపోటీగా రహదారిపై అధిక వేగంతో వస్తున్నాయన్నారు. వాహనాల వేగానికి ఇంటిలోని సామాగ్రి, వంట సామాగ్రి తరచూ కింద పడుతున్నాయని చిన్న పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చర్యలు తీసుకుని శాతవాహన ఇస్పాత్ కర్మాగారం వాహనాలను దారి మళ్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేదలకు అందించాల్సిన మందులు కాలం చెల్లాయి

-అధికారుల నిర్లక్ష్యమే అంటున్న రోగులు

పారవ వేయడానికి సిద్దంగాఉన్న కాలం చెల్లిన మందులు

బొమ్మనహాళ్, మే 23 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ప్రభుత్వ ధర్మాసుపత్రిలో 24 గంటలూ వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు ఉచితంగా మందులు అందించాలని ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని ఆసుపత్రి సిబ్బంది నీరు గారుస్తున్నారని, స్థానిక రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఆసుపత్రి సిబ్బంది ఫార్మసిస్ట్ సిబ్బంది, డాక్టర్లు రాకపోవడం, ఉన్న మందులన్నీ రోగులకు సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల మందులు వృథా అయ్యాయని రోగులు తెలిపారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఉచితంగా ప్రజలకు మందులు అందించి ప్రైవేట్ ఆసుపత్రుల కన్నా మెరుగైన వైద్యం పేదలకు అందించి ప్రజల మన్ననలు పొందంఆలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను వైద్య సిబ్బంది నీరు గారుస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రతిరోజు ఆసుపత్రికి వస్తే.. కేవలం రెండు మాత్రలు ఇచ్చి పంపి వేయడం వల్ల విలువైనమందులు మిగిలిపోయాయని స్థానికులు తె లిపారు. మందులు రోగులకు అందించాల్సినవి అందించకపోవడం వల్లే మందులకు కాలం చెల్లిపోయిందని, ప్రజలకు అందించాల్సిన మందులు చివరకు చెత్తకుప్పల్లో కనిపిస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజలకు ఉచిత సేవలు అందించాలన్న ఉద్దేశ్యాన్ని సంబంధిత అధికారులు ఇలా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మేధావులు అంటున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమేనని వారు తెలిపారు. వంటనే జిల్లా అధికారులు పర్యటించి చట్టపరమైన చర్యలు తీసుకుని విలువైన మందులు పేద రోగులకు అందేలా అధికారులను అప్రమత్తం చేయాలని స్తానికులు కోరారు. పై విషయమై డా.శ్రీలక్ష్మిని వివరణ కోరగా కాలంచెల్లిన మందులు మా దృష్టికి రాలేదని దాటవేశారు.

గంట్లమారెమ్మ జాతరలో పాల్గొన్న మాజీమంత్రి పల్లె

కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిరూరల్, మే 23, ప్రభాతవార్త : పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని బత్తలపలి గ్రామంలోమంగళవారం గంట్ల మారెమ్మ జాతరలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులు, బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం గ్రామస్తులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరంమాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పలువురు తెదేపానాయకులు, కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఇచ్చిన విందులను పల్లె స్వీకరించారు. పల్లె వెంట మాజీ ఎంపిపి బ్రహ్మయ్య, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను సహించం

- దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- లేపాక్షిలో పెద్దఎత్తున అఖిలపక్షం నాయకుల నిరసన

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

లేపాక్షి, మే 23 ప్రభాతవార్త : బావస్వేచ్ఛతో ప్రజా సమస్యలను ప్రభుత్వానికి ఎత్తిచూపుతూ అన్యాయ అక్రమాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం శోచనీయమని అఖిలపక్షం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం జర్నలిస్టులపై ఎంపి అవినాష్‌రెడ్డి అనుచరులు దాడికి నిరసనగా మంగళవారం ఉదయం లేపాక్షి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌బాబు ఆధ్వర్యంలో అఖిలపక్షం మద్దతుతో బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి ప్రజాస్వామ్య రాజ్యాంగ హక్కు కలిగిన భారతదేశంలో జర్నలిస్టులపై దాడులను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్, కాంగ్రెస్ మండల కన్వీనర్ రామాంజినేయులు, సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, బిజెపి మండల అధ్యక్షులు బద్రి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఫిరంగి ప్రవీణ్‌కుమార్‌లు మాట్లాడుతూ జర్నలిస్టులపై ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి అనుచరులు దాడి చేయడం శోచనీయమని, సిబిఐ తన దర్యాప్తులో నిందితున్ని అరెస్ట్ చేస్తుందనే సమాచారంతోనే మీడియా అక్కడ సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో జర్నలిస్టులపై వారి వాహనాలు, కెమెరాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, టిఎస్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అభిషేక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, ఎఐటియుసి నాయకులు గోవిందప్ప, అన్ని పార్టీల నాయకులు నాగలింగారెడ్డి, రాజప్ప, నారాయణరెడ్డి, రవి, నరసింహమూర్తి, రాజు, విలేకరులు సందీప్, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

బెలుగుప్ప, మే 23 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో పనిచేసే అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని గృహ నిర్మాణం కూడా జూన్ 2వ తేది పూర్తి చేయాలని, విద్యా వ్యవస్థలో లోటుపాట్లను చూడాలని అధికారులకు ఎంపిపి పెద్దన్న తెలియజేశారు. అందులో భాగంగా కరువు ఉపాధి పనులకు సంబంధించిన 100 రోజులు పూర్తి చేయాలని వారికి పని చేసిన వ్యక్తులకు త్వరలో వారం వారం పేమెంట్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. అనంతరం యలవలవంక గ్రామానికి చెందిన బాబునాయక్ జగనన్న కాలనీకి సంబంధించిన 334 సర్వే నెంబర్ వెబ్‌లాండ్‌లో ఉన్నదాన్ని తక్షణమే దానిని రద్దు చేయాలని అధికారులకు తెలియజేశ్శారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు మృతి

మృతి చెందిన యువకుడు

హిందూపురం టౌన్, మే 23 ప్రభాతవార్త

పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన దాదాపీర్ (21) అనే యువకుడు మంగళవారం కొటిపి రోడ్డులోని ఆర్టీఒ కార్యాలయం సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుని శరీరంపై గాయాలు వున్నాయి. దాదాపీర్ విగతజీవిగా పడివుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రెండవ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత-డిఎఫ్ఓ

మొక్కలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, మే 23, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ మనంది బాధ్యత అని సామాజిక వనరుల విభాగం డిఎఫ్ఓ శ్యామల పేర్కొన్నారు. మంగళవారం పెద్దకమ్మవారిపల్లి సమీపంలో గల దీనజనోద్ధరణ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ కార్యాలయాల అధికారులతో కలసి మేరీ లైఫ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణనానికి హామీకలగకుండా సమతుల్యం పాటించాలన్నారు. పర్యావరణ సమతుల్యానికి 7 అంశాలపై ప్రతి ఒక్కరూ ఆచరించాలని, అవి శక్తిని కాపాడడం, వ్యర్థాలను తగ్గించడం, ఎక్ట్రానిక్ వ్యర్థాలనుతగ్గించడం, ఆరోగ్యవంతమైన జీవన విధానం, సుస్థిర ఆహారపు అలవాట్లు, ప్లాస్టిక్ వినియోగించకపోవడం, జలపరిరక్షణ అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్‌లో ఉన్న 9 పభ్రుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బందితో పర్యావరణ సమతుల్యం కాపాడడంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు.

పట్టణ ప్రజాసమస్యలపై పోరాటం ఆగదు...

- వినతిపత్రం అందచేతలో పోలీసుల అడ్డగింపు హేయం.... - సిపిఐ పార్టీ- మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం.. కిటికీ అద్దాలు పగుళ్లు...- పోలీసుల అదుపులో 12 మంది సిపిఐ శ్రేణులు... కేసుల నమోదు...- పోలీసుల చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిఎస్‌పి

మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆందోళనల

గుంతకల్లు, మే 23 ప్రభాతవార్త : పట్టణ ప్రజాసమస్యలపై తమ పోరాటాలు ఆగవని, తాము సామరశ్యంగా మున్సిపల్ అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని కార్యాలయంలోకి వెళ్లేందుకు ఉపక్రమిస్తున్న తరుణంలో పోలీసులు తమను అడ్డుకోవడం హేయంగా ఉందని సిపిఐ పార్టీ శ్రేణులు ఆరోపించారు. మంగళవారం గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహి ంచి, అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేయాలన్న తలంపుకు పోలీసులు అడ్డుకోవడంతో వారిరువురి మధ్య తోపులాటలతో ఉద్రిక్త వాతావరణంను తలపించిన సంఘటన చోటుచేసుకుంది. ప్రథమంగా శాంతి పూర్వకంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు, పాలకులు వైఫల్యం చెందారని నినదిస్తూ ఆందోళన కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. కాగా మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో కౌన్సిల్ వారి సాధారణ సమావేశం నిర్వహణలో అధికారులు, పాలకులు నిమగ్నమయ్యారు. దీంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమం ముగింపు దశలో వినతిపత్రంను మున్సిపల్ కమీషనర్‌కు ఇచ్చేందుకు కార్యాలయంలోకి జొరబడేందుకు యత్నించారు. వారి జొరబడే తీరును అడ్డుకునేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేయడంలో వారిరువురి మధ్య తోపులాట చోటుచేసుకోవడంతో కార్యాలయంకు చెందిన ఓ కిటికీ అద్దం పగిలింది. దీంతో కోపోద్రిక్తులైన పోలీసులు మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిని అదుపులోకి తీసుకుని పలువురిని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈక్రమంలో పలువురు సిపిఐ శ్రేణులకు రక్తగాయాలు కావడం కొసమెరుపు. విషయం తెలుసుకున్న డిఎస్‌పి యు.నరసింగప్ప మున్సిపల్ కార్యాలయంకు చేరుకుని తమ పోలీసు సిబ్బంది పనితీరుపై తీవ్రంగా మండిపడుతూ తాను ముందే ఊహించి తగు చర్యలకు సూచనలు చేసినా ఫలితం లేకపోగా ఇలా అద్దం పగుల గొట్టడంలో ప్రజాధనం దుర్వినియోగం కావడం హేయంగా ఉందని, అందుకు భాధ్యులైన ఏ ఒక్కరిని విడిచిపెట్టకుండా కేసుల నమోదుతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలతో ఇద్దరు సిఐలపై మండిపడ్డారు. కాగా సదరు సంఘటనపై అటు అధికారులు, ఇటు పాలకులుతో కూడిన వైకాపా శ్రేణులు పలువురు ప్రజాధనం దుర్వినియోగం చేయడం తగదన్నారు. వారు కమ్యునిష్టులు కాదని అల్లరిమూకలుగా వ్యవహరించడం హేయంగా ఉందని, వారి తీరును తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. గతంలో ఏ పార్టీలైన ఆంధోళనల నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రజాధనం దుర్వినియోగం తీరులో కార్యాలయాలలపై దాడులు చేసిన తీరు లేదని గుర్తుచేశారు. కాగా టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో నిందితులుగా దాదాపు 12మంది సిపిఐ ప్రముఖ శ్రేణులు అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

నీరు రంగు మారింది వాస్తవమే... ప్రమాదకరం కాదు....

- మున్సిపల్ కమీషనర్ బండిశేషన్న- నీరు రంగు మారింది కాదని, అవి ముమ్మాటికీ కలుషిత నీరు... - టిడిపి కౌన్సిలర్లు- ఎమ్మెల్యే హామీగా అభివృద్ధి పనులలో జాప్యంపై స్పందించండి - టిడిపి సూటిప్రశ్న- సమాధానంపై దాటవేసిన అధికారులు... చైర్‌పర్సన్‌ల తీరు... - కౌన్సిల్ సమావేశంలో టిడిపి కౌన్సిలర్ల నిరసన గళం....
- ఉష్ణోగ్రత కారణంగానే నీరు రంగు మారిందని ఓ జపంలా సమాధానమిచ్చిన కమీషనర్

కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్, మున్సిపల్ కమీషనరు. , మున్సిపల్ కమీషనర్ ఛాంబర్ వద్ద భైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి కౌన్సిలర్లుతో పాటు టిడిపి శ్రేణులు

గుంతకల్లు, మే 23 ప్రభాతవార్త

గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో గల పట్టణంలో గత 20రోజులుగా మున్సిపాల్టీ నుండి కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరాలో రంగు మారి దుర్వాసనగా కలుషితనీరుగా ప్రతి ఇంటా పంపిణీ కావడంపై అధికార పార్టీ చైర్మెన్‌తో పాటు మున్సిపల్ అధికారులు స్పందనలో " నీరు రంగు మారింది వాస్తవమే.. అనారోగ్యాలకు, ప్రమాదకరం కాదని, ప్రస్తుతం వాతావరణంలో మార్పుగా ఉష్ణోగ్రతల హెచ్చుగా ఉండటంతోనే అంటూ వాతావరణంలో మార్పు వచ్చేవరకు ఇదే తీరుగా ఉంటుందన్న సత్యాన్ని గుర్తించాలని ఓ మంత్రజపం పఠిస్తున్న తీరులో సమాధానంగా మున్సిపల్ కమీషనర్ పేర్క

03ATP23_03ATP23.qxd 23-05-2023 PM 10:53 Page 1

నీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టండి

-చెడిపోయిన మోటార్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించండి -ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, స్కీమ్ కాంట్రాక్టర్లకు కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశం -పీఏబీఆర్‌లో సత్యసాయి, శ్రీరామిరెడి తాగునీటి పథకాల ప్లాంట్ల పరిశీలన -నిరసనల పేరుతో ప్రజలకు సమస్యలు సృష్టించొద్దని కార్మికులకు సూచన

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

ఈ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, స్కీమ్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ పీఏబీఆర్ డ్యాంను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను తనిఖీ చేసి ఇటీవల మరమ్మతులు చేయించిన మోటార్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ మోటార్లు చెడిపోతే వాటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించాలని, వేసవి సమయం కాబట్టి అదనపు మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అత్యవసర సమయంలో ఇతర తాగునీటి పథకాలకు కేటాయించిన అదనపు మోటార్లను వినియోగించుకోవాలని సూచించారు. శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి ప్రాజెక్టు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని సిబ్బంది కూడా నిరసనల పేరుతో అధికార యంత్రాంగానికి, సామాన్య ప్రజలకు సమస్యలు సృష్టించవద్దన్నారు. పీఏబీఆర్ డ్యామ్‌లో తలాషియా చేపల అభివృద్ధి కోసం మత్స్యశాఖ పరిధిలో చేపట్టాల్సిన నిర్మాణాలకు అంచనా వ్యయాలు పంపించాలని హెచ్ఎల్‌సీ అధికారులను ఆదేశించారు. కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి విజ్ఞప్తి మేరకు పీఏబీఆర్ కుడి కాలువవద్ద పార్కు నిర్మాణానికి సహకరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి, స్కీమ్ కాంట్రాక్టర్ హరినాథరెడ్డి, సత్యసాయి ప్రాజెక్టు డీఈఈ రామారావు, ఏఈ భార్గవ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జవహర్, హెచ్ఎల్‌సీ ఈఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పీఏబీఆర్ డ్యామ్‌లో నీటిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

వాలెంటీర్లకు సత్కారం అంటే సేవలను గుర్తించడమే

- నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, మే 23 ప్రభాతవార్త

వాలెంటీర్లకు సత్కారం అంటే సేవలను గుర్తించడమేనని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగర పాలక సంస్థ అదనపు సమావేశ భవనంలో నగరంలోని 1 నుంచి 18వ సచివాలయాల పరిధిలోని వార్డు వాలెంటీర్‌లకు వందనం కార్యక్రమంలో భాగంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ రమణాౌండ్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లను శాలువాతో సత్కరించి సేవా వజ్ర, సేవారత్న, సేవా మ్రిర మెడల్స్‌ను అందించారు. ఈసందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ..నగర అభివృద్ధిలో వాలెంటీర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. కేవలం ప్రతిభ ఆధారంగానే పూర్తి పారదర్శక విధానంలో జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో మెరుగైన సేవలు అందిస్తూనే ఉన్నారన్నారు. కాకపోతే ఇంకా మీ పనితీరు మెరుగు పరచుకునే వచ్చే ఏడాది సేవా వజ్ర, సేవారత్న అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లాలూ, అనిల్‌కుమార్‌రెడ్డి, ఇషాక్, లావణ్య, రాజేశ్వరి, జయలలిత, సుజాతమ్మ, సుమతి, లక్ష్మిదేవి, దేవి, బాబా ఫకృద్దీన్, రామాంజినమ్మ, బోయ నాగమణి, కోఆప్షన్ సభ్యులు ఉమా మహే శ్వరి, సుశీలమ్మ, కార్యదర్శి సంగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులను అందజేస్తున్న మేయర్ తదితరులు

జూన్ 12లోపు నాడు-నేడు పనులను పూర్తి చేయండి

- డీఈఓ ఎం.సాయిరామ్ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో మంగళవారం ఎంఈఓలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ ఎం.సాయిరామ్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో నాడు-నేడు రెండో విడత పనులను జూన్ 12వ తేదిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా ఈ నెల 25వ తేది నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాల అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జేవికె-4ను పరిశీలించి పాఠశాలలు పున:ప్రారంభం అయ్యేరోజు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెయిల్ అయిన పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను తనిఖీలు చేసి ఫోటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. అదే విధంగా బడి బయట పిల్లలను గుర్తించి పాఠ వాలలో చేర్పించారన్నారు. అంగన్‌వాడీ స్కూల్ పిల్లల్లో ఐదేళ్లు పూర్తి చేసిన విద్యార్థులను హై స్కూల్స్‌లో చేర్పించాలన్నారు. అనంతరం జగనన్న ఆణి ముత్యాల అవార్డుల ప్రదానోత్సవంకి సంబంధించిన ఇన్విటేషన్లు, కరపత్రాలను ఎంఈఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి గోవిందనాయక్, డివైఈఓ పద్మప్రియ, శంకర్‌ప్రసాద్, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈఓ ఎం.సాయిరామ్

ఎంఈఓలకు ఇన్విటేషన్లు, కరపత్రాలను అందజేస్తున్న డీఈఓ ఎం.సాయిరామ్

కరెంట్ కోతలు,విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ తెదేపా ధర్నా

ఆత్మకూరు మే 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో పెరిగిన కరెంట్ కోతలు,విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ ఆత్మకూరు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అసమర్థత,అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై భారం పడుతోందన్నారు.వైసిపి నాలుగేళ్ళ పాలనలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలనడ్డి విరుస్తోందన్నారు.ఎండకాలం ఉక్కు పోతతో ప్రజలు సతమతమవుతుంటే మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతలు వారిని మరింత ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.అనాధికార విద్యుత్ కోతలను ఆపి,ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిప పిల్లల ప్రతాప్, వాల్మీకీ-బోయ సాధికార సమితి రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు కందుల ఓబుళపతి, మాజీ ఎన్‌బికె ఫ్యాన్స్ మండల అధ్యక్షులు పూల ఓబుళపతి, హిందూపురం పార్లమెంట్ మైనార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి తపాల బాబా,రైతు సంఘం అధ్యక్షులు రవీంద్రరెడ్డి, పాపంపల్లి శ్రీనివాసరెడ్డి,తెలుగు యువత అధ్యక్షులు ఆనంద్,సోషల్ మీడియా అధ్యక్షులు బాలు ఉజ్జినప్ప, రాప్తాడు బిసి సెల్ ఉపాధ్యక్షులు బెస్తా తిమ్మరాయుడు, రాజారమేష్, ముట్టాల గ్రామ కమిటీ అధ్యక్షులు మురళి,హరి,గుజ్జల రవి తెదేపా నాయకులు అక్కులప్ప, రామదాసు, అదెప్ప,బోయ సుధాకర్, ఎగ్గిడి మల్లన్న, పోతన్న, ఉమాపతి, కొండన్న, ఆత్మకూరు గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మయ్య, మాల ఓబుళేసు, మండల తెదేపా మహిళా ఉపాధ్యక్షురాలు చెన్నమ్మ, లక్ష్మిదేవమ్మ,మెకానిక్ మహేష్, తేజారెడ్డి,మారెన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను పెంపును నిరసిస్తూ ధర్నా చేస్తున్న తెదేపా నాయకులు

గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాటం

- జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్

శింగనమల, మే 23 ప్రభాతవార్త

గిరిజనుల హక్కుల కోసం నిరంతరం పని చేస్తామని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రామస్వామి దేవాలయంలో జిపిఎస్ నూతన మండల కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిపిఎస్ నూతన మండల అధ్యక్షునిగా ఎం.భాస్కర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శిగా సుధీంనాయక్‌ను నియమించారు. గిరిజన ప్రజా సమాక్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్ అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ గిరిజనులు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన భాస్కర్‌ణాయక్, ప్రధాన కార్యదర్శి సుధీర్‌నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కమిటీకి, రాష్ట్ర కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు నాయక్, బిసి సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు పట్నం నగేష్, వైకాపా ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రవి కుమార్‌నాయక్, గౌరవాధ్యక్షులు రామకృష్ణనాయక్, ఆంజినేయులు, లోకునాయక్ తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిపిఎస్ నాయకులు

నూతన మండలాధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

మహాత్మాపూలే, డా.బిఆర్.అంబేద్కర్ ప్రతిభా పురస్కారం కోసం దరఖాస్తు చేసుకోండి

- చైర్మన్ మహాత్మాపూలే చారిటబుల్ ట్రస్టు డా.పోతుల నాగరాజు

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో

గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లోను, కళాశాలల్లోను పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు వారిని ఉన్నత చదువుల వైపు వెళ్లడానికి ఒక రకమైన ప్రోత్సాహకం అందించాలనే ఆలోచనలతోను ప్రభుత్వ విద్యను ప్రతి ఒక్కరికి నాణ్యతతో కూడిన విద్య ను అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు పయోగ పడుతుంది అనే ఆలోచనతో పూలే, అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ విద్యా సంవత్సరం అంటే 2023లో పదవ తరగతిలో 450 మార్కులు సాధించిన మహిళా విద్యార్థులు, ఇంటర్ 650 మార్కులు సాధించిన మహిళా విద్యార్థులు, ఈ పురస్కారం కోసం తమ వివరాలను జూన్ 20వ తేదీలోపుగా ఈ మొబైల్ నెంబర్‌లకు వాట్సాప్ చేయవలసినదిగా ట్రస్ట చైర్మన్ పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లోను చదివిన వారు మాత్రమే అర్హులన్నారు. 9949928999, 9182018677, 9441443 923, 9494435776, 9494435776లకు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు.

డా.పోతుల నాగరాజు

విధాన సౌధలో బళ్లారి ఎమ్మెల్యేల ప్రతిజ్ఞా విధి

బళ్లారి, మే23, ప్రభాతవార్త ; విధానసౌధలో జరిగిన శాసనసభ్యుల ప్రమాణవచనం జరగగా, విధానసౌధ తాత్కాలిక స్పీకర్ ఆర్‌వి దేశ్‌పాండే ఆధ్వర్యంలో బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, బళ్లారి శ్రీ కనకదుర్గమ్మదేవి పేరిట ప్రమాణవచనం స్వీకరించారు. రాజ్యాంగం విధి విధానాలతో నెలకొన్న ఈ వ్యవస్థలో శ్రద్ధ, నిష్టతో భారత పరమాధికారాన్ని సమర్థిస్తూ శాసనసభ్యుడిగా సేవలు అందిస్తానని ప్రమాణం స్వీకరించారు. అదేవిధంగా బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర కూడా భగవంతుడి పేరిట ప్రమాణవచనం స్వీకరించారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న నారా భరత్‌రెడ్డి, బి.నాగేంద్ర

ముగిసిన ఏపిఈ ఏపి సెట్ పరీక్షలు

- నేటి నుంచి కీ అందుబాటులో ఉంటుంది - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, మే 23 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ రాష్ట్ర విద్యా మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపిఈ ఏపిసెట్-2023 పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మ విభాగాలకు సంబంధించి సజావుగా పరీక్షలు ముగిసినట్లు జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90.7 శాతం విద్యార్థులు వివిధ విభాగాల పరీక్షలకు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విభాగం కీ మంగళవారం రాత్రి నుంచి అందుబాటులో ఉంటుం దని అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీ బుధవారం ఉదయం 11 గంటల నుంచి అందుబాటులో ఉంటుందని ఏపిఈ ఏపి సెట్ చైర్మన్, విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. ఈ కీ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే 26వ తేది ఉదయం 9 గంటల వరకు తెలియజేయనున్నట్లు విసి రంగ జనార్ధన్ సూచించారు.

విసి రంగ జనార్ధన్

ఎపీఐసెట్-2023-శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి సమావేశం

ఎస్కేయూ,మే 23,ప్రభాతవార్త: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మరియు ఎపీఎస్‌సీహెచ్ఈ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏపీఐసెట్-2023గాను శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి మరియు ఏపీఐసెట్-2023 చైర్మన్ ఆచార్య ఎం.రామ కృష్ణారెడ్డి సమావేశంలో భాగంగా మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో మే 24,2023న (బుధవారం) 111 కేంద్రాలలో ఏపీఐసెట్ పరీక్షను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ పరీక్షను రెండు సెషన్లలో ఉదయం 9.00 నుండి 11.30 వరకు మరియు మధ్యాహ్నం 3.00 నుండి 5.30 వరకు నిర్వహించబడుతుంది.ఈ పరీక్షలో 200 ప్రశ్నలకు 150 నిమిషాల్లో సమాధా నాలు రాయాలి.అన్ని ప్రశ్నలకు నాలుగు బహుళ ఎంపిక సమాధానాలు ఉంటాయి.పరీక్ష రాస్తున్న అభ్యర్థికి ముఖ్యమైన సూచనలు తెలిపిన ఎస్కే ఉపకులపతి అచార్య ఎం.రామకృష్ణారెడ్డి.అభ్యర్థులు తమ హాల్ టికెట్లు ముద్రించిన వివరాలను సరిగా ఉన్నాయో లేదో చెక్ చేసు ఓవాలని ఏదైనా వ్యత్యాసం ఉంటే ఏసీఐసెట్-2023 హెల్ప్ లైన్ సెంటర్‌కు కాల్ చేయాలని తెలిపారు.హాల్ టికెట్‌ను పరీక్ష కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద మరియు పరీక్ష హాల్లో కూడా చూపించాలి లెని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబడరు.అభ్యర్థులు తమ వివరాలను పరీక్ష కేంద్రం అధికారులు చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష రాయడనికి అనుమతించబడతారు. అభ్యర్థులు పరీక్ష హాల్లోనికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్,హాల్ టికెట్,ఐడి కార్డును తీసుకొని రావలెను.అభ్యర్థులు గుర్తింపు కార్డు (పాస్పోర్ట్/పాన్ కార్డు/ఓటరు కార్డు/ఆధార్ కార్డు/డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి) ఏదైనా ఒకదాన్ని తీసు ఒనిరావలెను. పరీక్ష ప్రరంభమైన తర్వాత అంటే ఉదయం 9.00, మధ్యాహ్నం 3.00 పరీక్ష హాల్లోకి అభ్యర్థిని అనుమతించరు,అలాగే పరీక్ష ముగిసే వరకు అంటే ఉదయం 11.30 మరియు సాయంత్రం 5.30 వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్లడానికి అనుమతించబడరు. అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి అనుమతించబడరు. క్యాలిక్యులేటర్లు,గణితం/లాగ్ టేబుల్స్,పేజర్లు,సెల్ ఫోన్లు,గడియారాలు (అన్ని రకాలు) పెద్ద కళ్లద్దాలు, ఏదైనా ఇతర ఉలక్ట్రానిక్ వస్తువులు,కాగితాలు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లడం నిషేధించబడింది.పరీక్ష సమయంలో చేయకూడని పనులు ఏదైనా చేస్తే అభ్యర్థుల పరీక్షను రద్దు చేయబడుతుంది.అలాగే వారిపై క్రిమినల్ చర్యలు తీసు ఒనబడతాయి.ఈ పరీక్షకు 24,298 మంది అమ్మాయిలు,24,864 మంది అబ్బాయిలు మొత్తం 49,162 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకా నున్నారు.అలాగే ఏపీఐసెట్-2023 పరీక్షను ఆంధ్రప్రదేశ్‌లో 109,తెలంగాణలో 2,మొత్తం 111 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య పి.మురళికృష్ణ,మాజి ఆచార్యులు ఏవి రమణ,కోర్ కమిటీ మెంబర్లు డాక్టర్ రఘునాథరెడ్డి మరియు డాక్టర్ కె.రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

- అర్బన్ టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో పవర్ ఆఫీస్ వద్ద నిరసన

అనంతపురం అర్బన్, మే 23 ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని కోరుతూ అర్బన్ టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో పవర్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. మంగళవారం అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు వైకుంఠప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో ఎనిమిది సార్లు విద్యుత్‌చార్జీలు పెంచారని, పేద, మధ్య తరగతి వర్గాలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతా మన్నారు. పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తలారి ఆదినారాయణ, మారుతి కుమార్ గౌడ్, డిష్ నాగరాజు, నారాయణస్వామి యాదవ్, సిమెంట్ పోలన్న, దలవాయి వెంకట నారాయణ, సుధాకర్ యాదవ్, గోళ్ల సుధాకర్‌నాయుడు, గుర్రం నాగభూషణ, ముక్తియార్, పూలబాషా, గోపాల్‌గౌడ్, ఆటో శంకర్, సున్నం శ్రీనివాసులు, బోయపాటి బాలప్ప, బొమ్మినేని శివ, రాయల్ రఘు, చెరుకు తోట పవన్, వన్నూరు, ఎస్ఎం బాషా, ముబారక్, వడ్డే మురళీ, తెలుగు మహిళలు సంఘ తేజశ్విని, వెంకట లక్ష్మి, వరలక్ష్మి, రమాదేవి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలిజేస్తున్న టిడిపి నేతలు

బిజెపి పార్లమెంట్ కన్వీనర్‌గా కనంపల్లి చిరంజీవిరెడ్డి నియామకం

అనంతపురం సిటీ, మే 23 ప్రభాతవార్త

అనంతపురంపార్లమెంట్ బిజెపి కన్వీనర్‌గా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కనం పల్లి చిరంజీవిరెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. విజయ వాడలో జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో పార్లమెంట్ కన్వీనర్‌గా చిరంజీవిరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర నేతలు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యచరణ రూపొందించుకుంటామని పేర్కొన్నారు. తనపై నమ్మ కంతో పార్లమెంట్‌కన్వీనర్‌గా నియమించిన అధిష్టానానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర బిజెపి నేతనల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని చిరంజీవిరెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈసందర్భంగా పార్టీ బలోపేతంపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న చిరంజీవిరెడ్డి

టిడిపి గెలుపు కోసం కృషి చేద్దాం

-ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి

శింగనమల, మే 23 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టీడీపీ ముఖ్య నాయకులను తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ నాయీబ్రాహ్మణ సాధికారత కమిటీ సభ్యులు సి.కేశవులు, ఎం.వెంకటప్ప మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అం దించారు. నియోజకవర్గ పరిధిలోని పుట్లూరు మండలం కడవపల్లి గ్రామానికి చెందిన కేశవులు, శింగనమల మండలానికి చెందిన ఎం.వెంకటప్ప, అనంతపురం పార్లమెంట్ నాయీబ్రాహ్మణ సాధికారత కమిటీ సభ్యులుగా నియమించినందుకు ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డిని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులును కలిసి శాలువా కప్పి పూల బొకే అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడుని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ, దేరంగుల శంకరయ్య, చితంబరప్ప, వెంకటప్ప, మౌలా, గంపమల్లయ్య, శ్రీకాంత్, పవన్, ఆదిత్య, అఖిల్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కేశవరెడ్డికి పూల బొకేను అందిస్తున్న దృశ్యం

ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

అనంతపురంలోని ఎస్ఎస్‌బి ఎన్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యువజన జాగృతి సొసైటీ, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ సం యుక్త నిర్వహణలో మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్‌ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రకృతి పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండాలని ప్రకృతి పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలియజేశారు. అలాగే యువజన జాగృతి సొసైటీ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ మన అందరి సామాజిక బాధ్యత అని పర్యావరణానికి ముప్పు వాటిల్లితే మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రమోహన్, ప్రసాద్, నెహ్రూ, యువ కేంద్ర, యువజన జాగృతి సొసైటీ సభ్యులతోపాటు పెద్ద ఎత్తున ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్‌కోతలు, చార్జీల పెంపును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో నిరసన

నార్పల రూరల్, మే 23 ప్రభాతవార్త

విద్యుత్ కోతలు, చార్జీల పెంపును నిరసిస్తూ శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు నార్పల మండల కేంద్రం లోని విద్యుత్ కార్యాలయం వద్ద టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకటనరసా నాయుడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మండల విద్యుత్ అధికారికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్

04ATP23_04ATP23.qxd 23-05-2023 PM 10:37 Page 1

రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి వాలంటరీ వ్యవస్థే శ్రీరామరక్ష

- ప్రతిపక్షాలను నిలువరించే శక్తి వాలంటరీ వ్యవస్థకు ఉంది - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, మే 23 ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వాలంటరీ వ్యవస్థే శ్రీరామరక్షగా నిలుస్తుందని తద్వార వాలంటరీలు వైసీపీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్ది మరో 30 ఏళ్ళు ఆయనను ముఖ్య మంత్రిగా చేయటానికి సైనికుల్లా కృషి చేస్తారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పట్టణ శివారులోని అనిమిరెడ్డి ఫ్యాక్టరీ నందు మంగళవారం ఎంపీపీ భోగాతి ముంళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓఆర్‌డి శశికళ అధ్వర్యంలో జరిగిన వాలం టరీలకు వందనం కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖితతో కలిసి గ్రామ, వార్డు వాల ంటరీల సేవ లకు సేవా వజ్ర, సేవా మిత్ర పురస్కారాలను అందజేసి ఘనంగా సత్క రించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మహా త్మగాంధీ కళలు గన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచివా లయ వ్యవ స్థను రూపొం దించి అమలు చేస్తున్నారని ఈక్రమంలో సచివాలయాల వాలం టరీలే వైసీపీ భవిష్యత్తుకు వారధులు అన్నారు. ప్రతిపక్షాలను నిలువరించే శక్తి ఒక్క వాలంటరీ వ్యవస్థకు మాత్రమే ఉందని తలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ వాలంటరీ వ్యవస్థ ద్వార సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిది ద్దాలన్న లక్ష్యంతో జగనో మ్మ హన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూత నందిస్తూ మార్గద ర్శకు లుగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వ పథ కాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నా రు. ప్రభుత్వం అమలు చేస్తు న్న పథ కాలు సాధిస్తున్న ప్రగ తిని ప్రజలకు వివరిస్తూ వైసీపీ విజయానికి కృషి చేస్తూ జగన్మోహ న్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా నన్ను (వైవీఆర్) ఎమ్మెల్యేగా చేయాలని వాలంరీలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో తహశీల్దార్ సునీ తాబాయి, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, గుత్తి మార్కె ట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశ వరెడ్డి, వైస్‌ఎంపీపీలు కాయల మహేష్, నక్కా సౌభాగ్యమ్మ, అనుంలపల్లి సర్పంచు నారాయణస్వామి, నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, బిబిఎస్ రుక్మాన్, జోజోడే కుమార్, అణిమిరెడ్డి, బెల్లాల రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నక్కా ఓబు లేసు, అనుంపల్లి సూరి, తవిశెల కృష్ణారెడ్డి, గౌరప్ప, రామచంద్ర, గ్రామ, వార్డు వాలం టరీలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా మిత్ర పురస్కారాలను అందజేస్తున్న దృశ్యం.

గడపగడపకు కార్యక్రమానికి ప్రజల నుండి విశేషస్పందన

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు, మే 23 ప్రభాతవార్త

మండలంలోని జెకెపల్లి పంచాయతీలోని హరిపురం, తనకంటపల్లి, కందు కూరిపల్లి గ్రామాల్లో మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేప ట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గ్రామస్తులు ఎమ్మెల్యేకు పూలమాలలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకా లతో నిరుపేదలను ఆదుకోవాలనే దృఢసంకల్పంతో రాష్ట్రంలోని ప్రజల అందరికి కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ది చేకూ రుస్తున్నారని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎలా ంటి అవినీ తికి తావులేకుండా ప్రతి రైతుకు వారి ఖాతాల్లో నేరుగా డబ్బు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారని మధ్యవర్తులు లేని ప్రభుత్వం కేవలం మన ప్రభుత్వమని రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండవ మారు ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ఎంపిపి గజ్జల ప్రసా ద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, ఎంపిడిఒ షేక్‌నసీమా, ఒడిసి ఎస్ఐ గోపినాథ్, నల్లమాడ మార్కెట్ యార్డుచైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్‌చైర్మన్ నక్కల చెన్నప్ప, రాష్ట్ర బట్రా జుల సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూ దనరాజు, రాష్ట్ర వడ్డెర్ల సం ఘం కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, వ్యవసాయాది . కా రి వీరజ్యోత్స్న, వైద్యాధి కారి అపర్ణ, ఆర్ఐ ఈశ్వరయ్య, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్య నారాయణరెడ్డి, బొట్టు స్వా మి, సర్పంచులు లక్ష్మీన రసమ్మ, శ్రీధర్‌రెడ్డి, శంకర్, ఆది, రంగారెడ్డి, ఎంపి టిసిలు పెద్దప్పయ్య, శ్రీరాములు, నారాయణ, నాగరాజు, సచివాల యం కన్వీ నర్లు హరినాథ్‌రెడ్డి, జయప్ప, జెసిబి బాబురెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇలు అని ల్, గుప్తా, డీలర్లు నాగరాజు, ఉత్తప్ప, ఆది, చౌడప్ప, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

అట్టహాసంగా శ్రీ సత్యసాయి, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

- పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌కెయూ వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి, ఆర్డిడి స్పోర్ట్స్ డైరెక్టర్ కృష్ణ

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో

.రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆ ధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి, ఫాదర్ వి న్సెంట్ ఫెర్రర్, డాక్టర్ వై ఎస్ఆర్ మెమోరియల్ క్రికె ట్ టోర్నీ మంగళవారం అట్టహాసంగా ప్రారం భమైం ది. ఎస్‌కె యూనివర్సిటీ మెయిన్ గ్రౌండ్‌లో తొలి మ్యాచ్‌ను ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎస్పి శ్రీనివాసరావు, ఎస్కేయూ వైస్ ఛాన్స్‌లర్ రామ కృష్ణారెడ్డి, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడల ద్వారా మాని సిక ఉల్లాసం కలుగుతుంది. స్నేహపూర్వకం పెరుగుతుంది. క్రీడా నైపుణ్యం పెరుగుతుంది. 8 ఏళ్లుగా పలు సందర్భాల్లో క్రికెట్ టోర్న మెం ట్‌లు నిర్వ హించారు. జిల్లాకు మంచి నీళ్లు రుచి చూపించిన సాత్య సాయి బాబా, పేద లకు పక్కా ఇళ్లు, గ్రామాల్లో చెక్ డాంల నిర్మాణ ంతోపాటు అనేక సేవా కార్య క్రమాలు చేపడుతూ జిల్లాకు ఒక వరప్రదా యణిగా మారిన ఫాదర్ ఫెర్రర్, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సాగునీ రును తీసుకొచ్చి కరువును పార ద్రోలిన దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని స్మరించుకోకుండా జిల్లాలో ఏ కార్యక్ర మం చేపట్టలేమన్నారు. ఈ ముగ్గురిని గుర్తు చేసు కోకుండా ఏ రాజకీయ ఉపన్యాసం చేసినా, సామాజిక ఉపన్యా సం చేసినా తప్పు అవుతాది. జిల్లాను ఉద్ధరించి నటువంటి ఈ ముగ్గురు మహానుభావులను స్మరించుకుంటూ వారి పేరిట మెమోరియల్ క్రికెట్ టోర్నీ నిర్వహించాలని ఆలోచించాం. అం దులో భాగం గానే.. టోర్నీ ఈ రోజు ప్రారంభిస్తున్నామన్నారు. 162 టీము లు పాల్గొంటున్నాయన్నారు. ప్రిలి మినరీ పోటీలు రాప్తాడు నియో జకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరుగు తాయి. సెమీఫైనల్, ఫైనల్ పోటీలు మాత్రం ఎస్కేయూ మైదానం లో జరుగుతాయి. నిర్వహణకు ఏర్పాట్లు చేసిన విసి రామకృష్ణారెడ్డికి కృత జ్ఞతలు, విసిగా రామకృష్ణ వచ్చిన తర్వాత విద్యార్థులతోపాటు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ సంతోషంగా ఉన్నారు. శాంతి భద్రతల నియంత్రణ విషయ ంలో గట్టిగా పని చేసే ఎస్పీ శ్రీని వాసరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. టోర్నీ విజేతకు లక్షా 20 వేల రూపాయలు, కప్, రన్నర్ జట్టుకు 60 వేలు రూపాయలు కప్, మూడో స్థానంలో నిలిచే జట్టుకు 30వేల రూపా యలు కప్, నాల్గో స్థానంలో నిలిచే జట్టుకు 15వేలు కప్ అందజే యను న్నారు. అనంతరం జిల్లా ఎస్పీ టాస్ వేసి ఆకుతోట పల్లి-చిన్నంపల్లి జట్ల మధ్య ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, మండల కన్వీ నర్లు, ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, మండల నాయకులు, కార్య కర్తలు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడాలను ప్రారంభిస్తున్న దృశ్యం

క్రీడాకారులను పరిచయం చేసుకుం టున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సమస్యలు తీర్చలేని సమావేశాలు ఎందుకు

- సమావేశంలో అధికారులపై మండిపడ్డ ప్రజా ప్రతినిధులు

రొద్దం,మే 23,ప్రభాతవార్త: స్థానిక వేలుగు కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చంద్రశేఖర్ అధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది.వైసీపీ ప్రభుత్వ ఏర్పడి నప్పటి నుండి మూడు నెలలకు ఒక సారి సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి సమావేశంలోను సమస్యలు అధికారులకు విన్నవించుకుంటూనే ఉన్నాము, కానీ అధికారులు పెడచెవిన పెట్టడం జరిగింది.సమస్యలు పరిస్కరించలేని సమావేశాలు ఎందుకు అని రొద్దం సింగల్ విండో ప్రెసిడెంట్ లక్ష్మినారా యణరెడ్డి,కలిపి సింగల్ విండో ప్రెసిడెంట్ కె.పి.శ్రీనివాసులు అధికారులపై మండిపడడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల శాఖ అధికారులు హాజరై ఆయా శాఖలకు సంబంధించిన విషయాలు తెలియజేయడం జరిగింది.ఈ సమావేశానికి మండల పరిధిలోని 19 సర్పంచులు ఉండగా కేవలం దొడ గట్ట.రుద్రం సర్పంచులు మాత్రమే హాజరైనారు.15 మంది ఎంపీటీసీలు ఉం డగా 6 మంది హాజరై నారు. లక్ష్మినారాయణరెడ్డి,కె.పి.శ్రీనివాసులు సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వా త ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు చేదోడుగా ఉండే వారి కష్ట,నష్టాల్లో పాలుపంచుకుంటూ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఉంటే అధికారులు మాత్రం సంవత్సరాలు గడుస్తున్నా ప్రజా ప్రతినిధులు చెప్పిన సమస్యలను తీర్చలే కపోతున్నారని, గ్రామాల్లో ప్రజా సమస్యలు తీర్చలేకపోతే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి ప్రయోజ నం లేకుండ పోయిందని,మండల అధికారులు మాత్రం నిమ్మకు నీరోచ్చినట్టు ఉన్నారని,ఇలగైతే రాబోవు రోజుల్లో ప్రజల్లోకి ఎలా వెళ్లా లని,ఇప్పటికైనా తీరు మా ర్చుకోండి అని హితవు పల కడం జరిగింది.ఏపీఓ జగదీష్, టిఎలతో సక్రమంగా పని చేయి ంచుకుని క్షేత్ర సహాయకుల ద్వారా కూలీల సంఖ్య పెంచా లని అంతేకా కుండా బకాయిల బిల్లులు వెంటనే చెల్లింపు చేయాల న్నారు.ఎప్పటికప్పుడు సమస్యలు తీర్చు కోలేకపోతే అందరం ఇబ్బం దులకు గురికావాల్సి ఉంటుందని,ఈ రోజు ఏవరైతే సమస్యలు తెలియజేస్తే,రాబోవు సమావేశంలో పునరావృతం కాకు ండా చూడాలని ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్,స్పెషల్ అఫి సర్ నరసయ్య అధికారులకు సూచిం చండం జరిగింది.అధికారులు సక్ర మంగా సనిచేస్తేనే ప్రజా ప్రతిని ధులకు అయా గ్రామాల్లో గౌరవం ఉంటు ందన్నారు.వీరు సమలవేశాలకు కూడా హాజరవుతారని లేదంటే రాను రాను ప్రజా ప్రతినిధులు ఏ సమావేశానికి హాజరుకారని వైసీపీ పార్టీ కార్యకర్తలే విసుక్కోవడం జరిగింది.

ఏపిఓ జగదీష్ పై అగ్రహం వ్యక్తం చేస్తున్న లక్ష్మినారాయణరెడ్డి

ప్రభుత్వానికి ప్రజలకు నడుమ వారధిగా పనిచేయాలి

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, మే 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు దరిచేర్చే రీతిన వాలంటీర్లు అంకితభావంతో ఓ వారవాధిగా విధులు నిర్వహించాలని ఎమ్మె ల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో మంగ ళవా రం వాలంటీర్లకు వందనం కార య్రకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులను వాలంటీర్లకు అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ అవార్డు రాని వాలంటీర్లు నిరుత్సాహపడరాదని ప్రతి ఒక్కరు పారదర్శకంగా ప్రభుత్వం అందించే నవరత్న పథకాలను రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్దిదారులకు అందించాలన్నారు. ప్రతి ఒక్క వాలంటీర్ మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. అయితే వారి పనితీరు మెరుగు పర్చుకునేందుకు ఈ అవార్డులను అందచేస్తున్నామన్నారు. గౌరవవేతనంతో, సేవాభావంతో మెరుగైన సేవలు అందిస్తున్న వాలంటీర్ల పనితీరు ఆదర్శ నీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిఎ ల్‌చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చర్మన్లు పద్మలతారెడ్డి, వరలక్ష్మి యాదవ్, ఎంపిపి విశాలా క్షి, వైస్‌ఎంపిపి తిరుపాలమ్మ, మున్సిపల్ కమీషనర్ శ్రీనివా సులు, ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ మహబూబ్‌బాష, వైకా పా ఇన్‌చార్జ్ శ్రీని వాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధ న్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ మల్లయ్య యాదవ్, జిల్లా నాయకులు రాజ్‌కు మార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, హరినాథ్‌రెడ్డి, గురుప్రసాద్ యాదవ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

వాలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

విద్యుత్ చార్జీల మోతతో ప్రజలపై పెనుభారం

- సబ్ స్టేషన్ వద్ద తేదేపా శ్రేణులు ఆందోళన

పెనుకొండ, మే 23 ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలమోతతో ప్రజలపై పెనుభారం పడుతోందని శ్రీసత్యసాయి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం బికె ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు విద్యుత్ చార్జీల పెంపు, అనధికార విద్యుత్ కోతలపై పెను కొండ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ పత్రికలో కోతలు లేని కరెంటు ఇస్తున్నట్లు జగన్ ప్రభుత్వం బొకుతున్నారని తెలిపారు. 20 14 లో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్ర స్థానం మొదలైంది. చంద్రబాబు ప్రభుత్వం 10వేల మెగా వాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యానికి పెంచారన్నారు. 73 ఏళ్ల చరిత్రలో 20 మం ది ముఖ్యమంత్రులు 7వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే చంద్రబా బునా యుడు ఒక్కరే 15వేల మెగావాట్ల విద్యుత్‌ఉత్పత్తి పెంచడం చరిత్ర అన్నారు. జగన్ ప్రభుత్వం ఇప్పటి వరకు 7 సార్లు ప్రజలపై విద్యుత్‌చార్జీలు పెంచి రూ.37వేల కోట్ల అదనపు భారం ప్రజలపై వేశారన్నారు. రైతుల పెంపు మో టార్లకు మీటర్లు బిగించాలని ప్రణాళిక సిద్ధం చేశారని, రైతులు మోటార్లకు మీటర్లు బిగించడానికి వస్తే మీటర్లు ధ్వంసం చేయాలన్నారు. రైతులకు తెలుగుదేశం పార్టీ మద్దతుంటుం దన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని, అనధికార విద్యుత్ కోతలను ఆపి, ప్రజలకు నాణ్య మైన విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత, కేశవయ్య, గుట్టూరు సూర్యనారా యణ, లక్ష్మినారాయణరెడ్డి, మునిమడుగు వెంకట రాముడు, బొక్సాంపల్లి రామకృ ష్ణ, రఘువీరా చౌదరి, రవిశంకర్, రామలింగ, హుజురుల్లాఖాన్, జావిద్, చంద్రకాం త మ మ్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు

మాట్లాడుతున్న బికె పార్థసారధి

నాణ్యమైన వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేయాలి

- రోగులకు నాణ్యమైన వైద్యమును అందించాలి - జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

ధర్మవరం.మే 23,ప్రభాతవార్త: నాణ్యమైన వేరుశెనగ విత్తనాలను పక్కాగా పంపిణీ చేయాలని,ఆ విత్తనాలతో రైతుల యెక్క పంటలు అధిక దిగుబడి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం వారు అకస్మికంగా పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు లోగల వేరుశె నగ విత్తన శుద్ధి కేంద్రాన్ని,మండల పరిధిలోని దర్శనమల రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మి ంగా తనిఖీ చేశారు.తొలుత కలెక్టర్ ఆర్డిఓ కార్యలయమునకు చేరుకొని,ఆర్డిఓ తిప్పే నాయక్‌తో డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు.డివిజన్ ప్రజల సమస్యలను సత్వరంగా పరిస్కరించేలా కృషి చేయాలని వారు సూచించారు.తదుపరి విత్తన శుద్ధి కేంద్రంలోని వేరుశెనగ విత్తనాలను వారు స్వయంగా పరిశీలించారు.ఈ నెల 29వ తేదిన జిల్లాలోని రైతులందరికీ కూడా వేరుశెనగ విత్తన పంపిణి రైతు భరోసా కేంద్రాలలో తప్పక సకాలంలో అందించేలా చర్యలు తీసు కోవాలని జిల్లా వ్యసాయ అధిక ారి వైవి సుబ్బారావుకు తెలిపారు.ఒక వేరుశెనగ బ్యాగు రూ.1674లతో అంది చాలని తెలిపారు.తదుపరి గిడ్డంగిలో గల వేరుశెనగ బస్తాల యేక్క స్టాకు నిల్వ రిజిస్టర్లు కూడా వారు తనిఖీ చేశారు.వేరుశెనగ విత్తన పంపిణికి సమయం తక్కువ ఉన్నందున సకాలంలో బస్తాలను పంపిణి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం దర్శనమల పీహెచ్సీ వైద్య కేంద్రాన్ని ఆకసి ్మకంగా లనఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు వైద్య సేవలు ఏమేమి అందిస్తున్నారు.అన్న వివరాలను మెడికల్ ఆఫిసర్ డాక్టర్ పుష్ప లత ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పాము కాటుకు కుక్క కాటు కు కూడా ఇంజ క్షన్లు మందులు ఉన్నాయని వైద్యు లు తెలిపారు. రోగుల ద్వారా ఎటు వంటి ఫిరా యదులు అంద కుండా చక్కటి వైద్యా న్ని అందించే బాధ్యత వైద్యుల ది, సిబ్బంది దేనని తెలిపారు.రక్త పరీక్షలు కూడా సక్రమంగా నాణ్యతగా చేమాలని సూచించారు. రోగ నివారణ లో అం దరూ మంచి వైద్యాన్ని అందించి నప్పుడే పీహెచ్సీకి మంచి గుర్తింపు అభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ తిప్పే నాయక్,డి ఎం అండ్ హెచ్ఓ కృష్ణారెడ్డి, డిప్యూటి డిఎంఅండ్ హెచ్ ఓ సెల్వియా సాల్మ న్,జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు,మెడికల్ ఆఫిసర్ రుష్పలత, ఎమ్మార్వో యుగేశ్వరి దేవి,ధర్మవరం మండ ల డివిజన్ సలహా వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య,ఏపీ సీడ్స్ మెనెజర్ ధనలక్ష్మి,వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి,ఎంపీడీఓ మమతా దేవి,పిహెచ్సి హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు,గ్రామ వ్యవసాయ అధికారి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విత్తన వేరుశెనగను పరిశీలిస్తున్న దృశ్యం

వాలెంటీర్లకు సత్కారం సేవలను గుర్తించడమే

- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

పెనుకొండ, మే 23 ప్రభాతవార్త

వాలెంటీర్లకు సత్కారం సేవలను గుర్తించడమేనని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ అన్నారు. మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిధిలోని వార్డు వాలెంటీర్లకు వందనం కార్య క్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ము ఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాలెంటీ ర్లను శాలువాతో సత్కరించి సే వా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పతకాలను అందించారు. అభి వృ ద్ధిలో వాలెంటీర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. కేవలం ప్రతిభ ఆధారంగానే పూర్తి పారదర్శక విధానంలో సేవా వజ్ర, సేవారత్న అవార్డులకు వాలెం టీర్లను ఎంపిక చేశారని, సేవావజ్ర, సేవారత్న అవార్డులు రాని వారు పనిచేయడం లేదు అని కాదన్నారు. ప్రతి ఒక్కరూ తమతమ పరిధిలో మెరుగైన సేవలు అందిస్తూనే ఉన్నారన్నారు. ఇంకా మీ పనితీరు మెరుగు పరచుకునే వచ్చే ఏడాది సేవావజ్ర, సేవారత్న అవార్డులు సాధించాలని ఆకాం క్షించారు. 2019లో మనందరి ప్రభుత్వం వచ్చాక దాదాపు 25 సంక్షేమ పథకాలకు లబ్దిదారులకు ఎంపిక చేసే విషయంలో కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పేదవాడికి మంచి చేయాలని, స్వచ్ఛందంగా సేవలందిం చేందుకు ముందుకు వచ్చిన 2.6లక్షల మంది మహా సైన్యమే వాలెంటీర్ వ్యవస్థ అన్నారు. దేశంలో మును పెన్నడూ లేని విధంగా ప్రభుత్వాన్ని ప్రజల గడప దగ్గరకు తీసుకెళ్తూ, పేద లకు మంచి చేయాలని తపన, తాపత్రయంతో అమలు చేస్తున్న 25 సంక్షేమ పథకాలను ప్రతి గడపకు నేరుగా వెళ్లి అందజే స్తున్న వాలెంటీర్లకు వందనం అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఒ శివశంకరప్ప, తహశీల్దారు స్వర్ణలత, వైస్ ఎంపిపి రామా ంజినేయులు, మండల పార్తీ కన్వీనర్ నాగలూరుబాబు, సిం గిల్ విండో అధ్యక్షులు క్రిష్ణరెడ్డి, నాయకు లు రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాం త్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కార్యకర్తలు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

సన్మాన గ్రహీతలతో ఎమ్మెల్యే, తదితరులు

ఈదురు గాలులకు దెబ్బతిన్న పండ్లతోటలను పరిశీలించిన అధికారులు

పంటలు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటాం - జిల్లా వ్యవసాయాఖ సలహామండలి చైర్మన్

బత్తలపల్లి, మే 23 ప్రభాతవారన

మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వాన, ఈదురు గా లులకు దెబ్బతిన్న పంటలను మంగళవారం అధికారులు పరిశీలిం చారు. పంటలు దెబ్బతిన్న ప్రతి రైతును ప్రభుత్వం నుండి పంటనష్టం అందేలా చూసి ఆదుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ ఆవుల రమణారెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి చంద్రశేఖర్ బాధిత రైతులకు హమీ ఇచ్చారు. పండ్ల తోటలు దెబ్బతిన్న విషయం తెలుసుకు న్న చైర్మన్, అధికారులు లింగారెడ్డిపల్లి, గ్రామంలో రైతులు చంద్రశేఖ ర్‌రె డ్డి, గోవిందరెడ్డిల అరటిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న పలువురు రైతులు భూ ములను బీడుగా వుంచుకోలేక, వివిధ రకాలైన పండ్ల తోటలను సాగు చేస్తు న్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు సంవృద్ధిగా కురు స్తుం డడంతో ఎక్కడా చూసిన భూములు పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. దిగుబడి చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు దక్కడం లేదన్నారు. రైతులు ఎవ్వరూ అధైర్యప డవద్దని, పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఆధుకునే చర్యలు చేపడతామన్నారు. పంట నష్టపోయిన రైతుల ఆవేధన చెప్పలేని ని, ఎవ్వరూ ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా వుండాలన్నారు. ఉద్యాన వనశాఖ అధికారులు పంటనష్టాలను అంచనావేస